AUM SRI SAI RAM
SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA
P Venkat Rao
State President
: 9000 511 567
: sp.tg@sssoindia.org

**Cir.No.24/2025/SP/TS** **Date: 01-12-2025**

# శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని - రథోత్సవం

## (తేది: 05-12-2025 నుండి 10-02-2026 వరకు)

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,
ఆత్మీయ సాయిరాం!

స్వామివారి శతజయంతి వేడుకల (2025-26) సందర్భముగా దేశ వ్యాప్తంగా భగవానుని దివ్య రథయాత్రలు "ప్రేమ ప్రవాహిని" పేరిట అత్యంత శోభాయమానంగా నిర్వహించబడుతున్న విషయం మీ అందరికీ విదితమే.

భగవానుని దివ్య అనుగ్రహంతో మన రాష్ట్రంలో ఈ రథయాత్ర 2025 డిసెంబర్ 5వ తేదీ, శుక్రవారం ఉదయం 9.30 గంటలకు, ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ గద్వాల అమ్మవారి ఆలయ ప్రాంగణం నుండి భవ్యంగా ప్రారంభమగును. అనంతరం స్వామివారి దివ్య ప్రేమను ప్రసరింపజేస్తూ, భగవానుని దివ్య దర్శన, స్పర్శన, సంభాషణ భాగ్యాలు అందిస్తూ 2026 ఫిబ్రవరి 10వ తేదీ, మంగళవారం వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రథయాత్ర కొనసాగును.

ఈ సందర్భముగా, ప్రతీ జిల్లా అధ్యక్షులు తమ జిల్లా పరిధిలో నిర్వహించవలసిన ఏర్పాట్లను తగిన విధంగా సమర్థంగా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సూచన: ముఖ్యంగా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామ గ్రామాలలో నూతన భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించడం, ప్రేమతో అందరినీ సంస్థ కార్యక్రమాలకు ఆహ్వానించడం చేయాలని జిల్లా అధ్యక్షులకు మనవి.

ప్రేమప్రవాహిని - రథోత్సవం పర్యటన వివరాలు, ఇతర సూచనలు జత చేయబడ్డాయి.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు

ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు - తెలంగాణ

## శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని - రథోత్సవం

### శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని ప్రధాన లక్ష్యం:

శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని కేవలం ఒక ప్రయాణం కాదు - ఇది ప్రేమ యొక్క దైవిక ప్రవాహం, భగవాన్ శ్రీ సత్యసాయీశుని యొక్క అనంతమైన కృప నుండి పుట్టిన పవిత్ర లక్ష్యం. స్వామివారి దివ్య ఆగమనం యొక్క శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విస్తరిస్తున్న ఈ పవిత్ర యాత్ర, మన దేశవ్యాప్తంగా స్వామివారి శాశ్వత సందేశాన్ని తీసుకువెళ్లడానికి రూపొందించబడింది. ఇది కులం, మతం మొదలగు విభజనలను అధిగమించి అందరినీ ఒక సాధారణ ఉద్దేశ్యంతో ఏకం చేసే లక్ష్యం. ప్రతి హృదయంలో దైవిక ప్రేమ జ్యోతులను తిరిగి ప్రకాశింపజేసి ఇది మానవాళిని కలిసి కట్టుగా ప్రయాణించమని పిలుస్తుంది. "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు" మరియు "ఎప్పటికీ సహృదయముతో సహాయం చేయుము, ఎప్పుడూ ఎవ్వరిని బాధించకు" అనే దైవ సందేశాన్ని మన అవనిపై ప్రతి మూలలో ప్రతిధ్వనింపజేస్తుంది.

### ప్రేమ ప్రవాహిని రథోత్సవంలో పాటించవలసిన విధి విధానాలు:

#### అలంకరణ :

నిత్యం స్వామివారి చిత్రపటము, స్వామివారి పాదుకలు మరియు రథాన్ని వివిధ రకాల తాజా పూల దండలు, పుష్ప మాలలతో అందముగా అలంకరించవలెను.

#### ఆధ్యాత్మిక విభాగం :

1. స్వాగత ద్వారాలు (ఆర్చెస్) మంగళతోరణాలు ఏర్పాటు చేసి సాంప్రదాయ స్వాగతం: పూర్ణకుంభంతో స్వాగతం పలకవలెను.
2. స్వామివారికి ప్రభాతసేవ: ఓంకారం, సుప్రభాతం, షోడశోపచారాల పూజ నిర్వహించి ప్రేమప్రవాహిని రథోత్సవం ప్రారంభించవలెను.
3. వేద పారాయణం, భజనలు నిర్వహించవలెను.
4. రహదారి వెంట ప్రజలకు విభూతి ప్రసాదం, స్వామివారి చిత్రపటం, స్వామివారి దివ్య సందేశ కరపత్రముల పంపిణి నిర్వహించవలెను.

## సాంస్కృతిక సాంప్రదాయ ప్రదర్శనలు :

### మహిళా విభాగము :

స్థానికంగా నిర్వహించే గ్రామీణ మహిళా నృత్యాలు, కోలాటాలు, పూలతో అలంకరించిన బతుకమ్మలు, సర్వధర్మ ఎంబ్లెమ్, సర్వధర్మ జండాలు వివిధ రంగుల జండాలు పట్టుకొని ఇరు వైపులా నడవడం.

### బాలవికాస్ విభాగము :

సర్వధర్మ దేవతల వేషధారణ, స్వామివారి సందేశాల ప్లకార్డులు, చిన్నారుల సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలు, కోలాటములు మొ.

### యువజన విభాగము :

ప్రేమప్రవాహిని ముందు వైట్ డ్రెస్ ధరించి ద్విచక్ర వాహనాలాలతో పైలెట్ గా (బైక్ ర్యాలీ) ప్రేమప్రవాహినికి రహదారి సుగమం చేస్తూ ముందుకెళ్లటం. వివిధ రకాల సాంస్కృతిక పల్లె నృత్యాలు చేయడం, కోలాటములు, ఉత్సాహంగా స్వామివారి భజనల పై నృత్యాలు చేయడము పుష్ప వర్షం మొదలైన సేవలు.

### సేవా విభాగము :

స్వామివారి విభూతి ప్రసాదము, స్వామివారి చిత్రపటము, త్రాగునీరు పంపిణీ నిర్వహణ. ఊరేగింపునకు ఇరువైపులా త్రాళ్లతో క్రమపద్ధతిలో రథయాత్ర సాగునట్లు నిర్వహించవలెను. ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా  చూడవలెను, ఫలహారం, భోజన సదుపాయము, వృద్ధులను కార్లలో తరలించుట ఇత్యాది సేవలు అందించవలెను.

## ప్రేమప్రవాహిని రథోత్సవంలో సాయంకాల సమయములో పాటించవలసిన విధి విధానాలు:

వేదికను ఏర్పాటుచేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు మరియు ఆధ్యాత్మిక ప్రసంగాలు, ప్రతి ఒక్కటి భగవాన్ ప్రేమ మరియు సేవ సందేశంతో ప్రతిధ్వనించేలా చూడవలెను.

## రాష్ట్రములో ప్రేమప్రవాహిని ఇంచార్జీలు:

1. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా : శ్రీ G.నరసింహులు (జడ్చర్ల)
2. రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాలు : శ్రీ A.లక్ష్మీనారాయణ ( కోస్గి )
3. హైదరాబాద్ జిల్లా : శ్రీ A.వాసుదేవ్ రావు.
4. ఉమ్మడి నల్గొండ జిల్లా : శ్రీ P.కృష్ణ ప్రసాద్ (హైదరాబాద్ )
5. ఉమ్మడి ఖమ్మం జిల్లా : శ్రీ రాంప్రసాద్ (ఖమ్మం)
6. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : శ్రీ B.ప్రవీణ్ కుమార్
7. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా : శ్రీ B.రవి
8. ఉమ్మడి వరంగల్ జిల్లా : శ్రీ కస్తూరి వెంకటేశ్వర రావు
9. మేడ్చల్ జిల్లా : శ్రీ S.హరినాథ్ రెడ్డి
10. ఉమ్మడి కరీంనగర్ జిల్లా : శ్రీ G.మహేశ్ కుమార్
11. ఉమ్మడి మెదక్ జిల్లా : శ్రీ T.వెంకట నర్సింహా రెడ్డి

గమనిక: మీ మీ జిల్లా రథయాత్ర సమావేశములకు పై ఇంచార్జీలను ఆహ్వానించి తత్సంబంధిత చర్చలలో భాగస్వామ్యం చేయవలెను.

## ముఖ్య అంశాలు :

1. గ్రామాలలో ప్రజలకు స్వామివారి ప్రేమప్రవాహిని రాకను ముందుగా దండోరా వేయించవలెను.
2. ప్రింట్ మీడియా / ఎలక్ట్రానిక్ మీడియా వారికి ముందుగా తెలియపరచవలెను.
3. ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత ప్రభుత్వ అధికారులను ఆహ్వానించవలెను.
4. స్థానిక పోలీస్ / ట్రాఫిక్ పోలీస్ వారి అనుమతి మరియు వారి సహకారము తీసుకోవలెను.
5. మీ జిల్లాలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించే సేవలు, సమితి / భజన మండలి వివరాలతో కూడిన సమాచార ఫ్లెక్సీలు ప్రదర్శించవచ్చు.
6. ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ ను నియమించవలెను.

## గమనిక :

ప్రతిరోజు ప్రేమప్రవాహినిలో ప్రభాతసేవ అనంతరం రథోత్సవం ప్రారంభించవలెను. జిల్లాలో నిర్దేశించుకున్న మార్గము ద్వారా రథయాత్ర కొనసాగిస్తూ మధ్య మధ్యన సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్న భోజనాలు / నారాయణసేవ నిర్వహిస్తూ గమ్యస్థానాన్ని చేరుకొని సాయంత్రము సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రసంగాల అనంతరం రాత్రి 8 గంటలకు ముగించి ప్రక్క జిల్లా వారికి ప్రేమప్రవాహినిని (రథమును) అందజేయవలెను.

తదుపరి ప్రక్క జిల్లావారు రథమును అలంకరించుకొని మరునాడు ఉదయం వారి జిల్లాలో ఉదయము 5.30 గంటలకు కార్యక్రమము మొదలుపెట్టవలెను. ఇది ప్రతి జిల్లావారు గమనించి అనుసరించగలరు.

# శ్రీ సత్య సాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్రం

భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతోత్సవాలు 2025 -2026



## శ్రీ సత్య సాయి భగవానుని ప్రేమామృతం ప్రవహించు ప్రేమప్రవాహిని మార్గము సూచిక

| క్ర.సం. | ప్రేమవాహిని ఆగమనం జిల్లా | ఆగమనం తేదీ | ముగింపు తేదీ | కేటాయించిన సమయం | | తదుపరి ఆహ్వానించు జిల్లా |
|---|---|---|---|---|---|---|
| 1 | జోగులాంబ గద్వాల్ | 05.12.2025 | 05.12.2025 | ఒక రోజు | 1 | వనపర్తి |
| 2 | వనపర్తి | 06.12.2025 | 06.12.2025 | ఒక రోజు | 1 | నాగర్‌కర్నూల్ |
| 3 | నాగర్‌కర్నూల్ | 07.12.2025 | 8.12.2025 | రెండు రోజులు | 2 | మహబూబ్‌నగర్ |
| 4 | మహబూబ్‌నగర్ | 9.12.2025 | 11.12.2025 | మూడు రోజులు | 3 | వికారాబాద్ |
| 5 | వికారాబాద్ | 12.12.2025 | 13.12.2025 | రెండు రోజులు | 2 | రంగారెడ్డి |
| 6 | రంగారెడ్డి | 14.12.2025 | 19.12.2025 | ఆరు రోజులు | 6 | హైదరాబాద్ |
| 7 | హైదరాబాద్ | 20.12.2025 | 25.12.2026 | ఆరు రోజులు | 6 | మేడ్చల్ మల్కాజ్‌గిరి |
| 8 | మేడ్చల్ మల్కాజ్‌గిరి | 26.12.2025 | 31.12.2025 | ఆరు రోజులు | 6 | యాదాద్రి భువనగిరి జిల్లా |
| 9 | యాదాద్రి భువనగిరి జిల్లా | 01.01.2026 | 01.01.2026 | ఒక రోజు | 1 | నల్గొండ |
| 10 | నల్గొండ | 02.01.2026 | 03.01.2025 | రెండు రోజులు | 2 | సూర్యాపేట |
| 11 | సూర్యాపేట | 04.01.2026 | 05.01.2026 | రెండు రోజులు | 2 | ఖమ్మం |
| 12 | ఖమ్మం | 06.01.2026 | 07.01.2026 | రెండు రోజులు | 2 | భద్రాద్రి కొత్తగూడెం |
| 13 | భద్రాద్రి కొత్తగూడెం | 08.01.2026 | 09.01.2026 | రెండు రోజులు | 2 | మహబూబాబాద్ |
| 14 | మహబూబాబాద్ | 10.01.2026 | 10.01.2026 | ఒక రోజు | 1 | వరంగల్ రురల్ |
| 15 | వరంగల్ రురల్ | 11.01.2026 | 12.01.2026 | రెండు రోజులు | 2 | వరంగల్ అర్బన్ |
| 16 | వరంగల్ అర్బన్ | 13.01.2026 | 15.01.2026 | మూడు రోజులు | 3 | భూపాలపల్లి |
| 17 | భూపాలపల్లి | 16.01.2026 | 16.01.2026 | ఒక రోజు | 1 | పెద్దపల్లి |
| 18 | పెద్దపల్లి | 17.01.2026 | 18.01.2026 | రెండు రోజులు | 2 | మంచిర్యాల |

| క్ర.సం. | ప్రేమవాహిని ఆగమనం జిల్లా | ఆగమనం తేదీ | ముగింపు తేదీ | కేటాయించిన సమయం | | తదుపరి ఆహ్వానించు జిల్లా |
|---|---|---|---|---|---|---|
| 19 | మంచిర్యాల | 19.01.2026 | 20.01.2026 | రెండు రోజులు | 2 | ఆసిఫాబాద్ |
| 20 | ఆసిఫాబాద్ | 21.01.2026 | 22.01.2026 | రెండు రోజులు | 2 | ఆదిలాబాద్ |
| 21 | ఆదిలాబాద్ | 23.01.2026 | 24.01.2026 | రెండు రోజులు | 2 | నిర్మల్ |
| 22 | నిర్మల్ | 25.01.2026 | 25.01.2026 | ఒక రోజు | 1 | నిజామాబాద్ |
| 23 | నిజామాబాద్ | 26.01.2026 | 28.01.2026 | మూడు రోజులు | 3 | కామారెడ్డి |
| 24 | కామారెడ్డి | 29.02.2026 | 29.01.2026 | ఒక రోజు | 1 | సిరిసిల్ల |
| 25 | సిరిసిల్ల | 30.01.2026 | 30.01.2026 | ఒక రోజు | 1 | జగిత్యాల |
| 26 | జగిత్యాల | 31.01.2026 | 01.02.2026 | రెండు రోజులు | 2 | కరీంనగర్ |
| 27 | కరీంనగర్ | 02.02.2026 | 03.02.2026 | రెండు రోజులు | 2 | సిద్దిపేట |
| 28 | సిద్దిపేట | 04.02.2026 | 05.02.2026 | రెండు రోజులు | 2 | జనగామ |
| 29 | జనగామ | 06.02.2026 | 06.02.2026 | ఒక రోజు | 1 | సిద్దిపేట |
| 30 | మెదక్ | 07.02.2026 | 07.02.2026 | ఒక రోజు | 1 | సంగారెడ్డి |
| 31 | సంగారెడ్డి | 08.02.2026 | 10.02.2026 | మూడు రోజులు | 3 | బీదర్ కర్ణాటక |
| మొత్తం రోజులు | | | | | 68 | ముప్పై ఒక్క జిల్లాలు |

గమనిక :

1. ఒక రోజు : ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు
2. రెండు రోజులు : రెండు పగలు ఒక రాత్రి
3. .మూడు రోజులు : మూడు పగలు రెండు రాత్రులు
4. నాలుగు రోజులు : నాలుగు పగలు మూడు రాత్రులు

**ప్రేమ ప్రవాహిని మార్గం మరియు షెడ్యూల్ ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి, కానీ ప్రతి కార్యక్రమంలో సాధారణంగా ఓంకారం, సుప్రభాతం, భజనలు మరియు మధ్యాహ్నం ఊరేగింపుతో ఉదయం కార్యక్రమం, ఆ తర్వాత సాయంత్రం హారతి మరియు మహాప్రసాదంతో కార్యక్రమం ఉంటుంది. నిర్దిష్ట తేదీలు మరియు ప్రదేశాల కోసం, మీరు స్థానిక శ్రీ సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ వెబ్‌సైట్‌లు**

ఇతర వివరాలకు : శ్రీ నర్సింహా రెడ్డి : 9949749002

శ్రీ డి సి ఆనంద్ : 9246200301